# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ మంగళవారం, 04 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 179 పేజీలు 08 వెల : 6/-


# ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

- పార్టీ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ పిలుపు
- ఎమ్మెల్యేల అనర్హతపై ఒకేసారి వాదనలు వింటాం!
- బీఆర్ఎస్ సభ్యుల పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు
- కేటీఆర్ పిటిషన్లు కలిపి విచారణ.. 10కి వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఎప్పుడైనా ఉప ఎన్నికలు రావొచ్చుని, సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా స్పీకర్ కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని కేటీఆర్ జనవరి 29న సుప్రీంకోర్టులో రిట్ దాఖలు చేశారు. కాగా, ఈ పిటిషన్ సోమవారం ధర్మాసనం ముందుకు రాగా ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గత తీర్పులు చూస్తుంటే.. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు పడడం ఖాయంగా కనిపిస్తోందని, ఫిరాయింపుదారులను కాంగ్రెస్ పార్టీ కాపాడటం అసాధ్యమని ఎక్స్ వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు.





## కుంభమేళా
# తొక్కిసలాటపై గరంగరం

- మృతుల జాబితా వెల్లడించాలని ప్రతిపక్షాల ఆందోళన
- సమాధానం చెప్పాల్సిందేనంటూ వెల్‌లోకి దూసుకెళ్లిన విపక్షం
- వామపక్ష ఎంపీల వాకౌట్

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మూడో రోజైన సోమవారం ప్రతిపక్షాల ఆందోళనలతో ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. ప్రతిపక్ష ఎంపీలు కుంభమేళా విషాదంపై లోక్‌సభలో చర్చకు పట్టుబట్టారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నోత్తరాలను సస్పెండ్ చేసి గత నెల 29న ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే తొక్కిసలాటలో మరణించిన వారి పూర్తి జాబితాను విడుదల చేయాలని నినదించారు. అనంతరం సభ్యులు సభలోని వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేస్తూ నిరసనలు తెలిపారు. విపక్షాల ఆందోళనపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. "ప్రజలు మిమ్మల్ని ఎంపీలుగా ఎన్నుకున్నది. నినాదాలు చేయడం, సభా కార్యకలాపాలకు భంగం కలిగించడం, బల్లలు పగలగొట్టేందుకా?" అని మండిపడ్డారు. మరోవైపు ప్రతిపక్ష ఎంపీలు 'తానాషాహీ నహీ చలేగీ' అని నినాదాలతో హొరెత్తించారు. మాకూ ప్రశ్నలు అడిగే అవకాశం కల్పించాలని స్పీకర్‌ను పదేపదే కోరారు. దీంతో మరోసారి స్పీకర్ ఓం బిర్లా విపక్ష ఎంపీలకు విజ్ఞప్తి చేస్తూ "దయచేసి ప్రశ్నోత్తరాల సమయానికి అంతరాయం కలిగించకండి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రతి ఎంపీ తమ అభిప్రాయం చెప్పేందుకు అవకాశం ఇస్తాం' అని అన్నారు. కాగా గందరగోళం మధ్యే లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయం ముగిసింది. ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ సహా ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

### రాజ్యసభలో ఎంపీల వాకౌట్

మరోవైపు ఇటీవల మరణించిన ఎంపీలకు నివాళులర్పిస్తూ రాజ్యసభ ప్రారంభ మైంది. అయితే కుంభమేళా ఘటనపై ప్రతిపక్షాల సభ్యులు నినాదాలు చేశారు. గత పార్లమెంట్ సమావేశంలో కేంద్ర హౌం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దృష్టి సారించి దేశవ్యాప్తంగా రాజ్యాంగం, బిఆర్ అంబేద్కర్ పట్ల పెరుగుతున్న అగౌరవ సంఘటనలపై చర్చించడానికి కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ రణదీప్ సింగ్ సూర్జేవాలా సోమవారం మోషన్ నోటీసును సమర్పించారు.

మిగతా 5లో..



# తెలంగాణ రైల్వేకు రూ.5,337 కోట్లు

- రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ కేటాయింపులు రూ.5,337 కోట్లు..
- సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్
- కవచ్ 4.0 కోసం ట్రయల్స్
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం 2025-26 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో రూ.5,337 కోట్లు కేటాయించినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధిక కేటాయింపు ఇదేనని వివరించారు. సోమవారం ఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల రైల్వే ఉన్నతాధికారులతో వర్చువల్ లో మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఇతర సీనియర్ అధికారులు రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ కేటాయింపులు రూ.5,337 కోట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక బడ్జెట్ సగటు వ్యయం రూ.886 కోట్లు మాత్రమేననీ, దీనితో పోలిస్తే రాష్ట్రానికి ఆరురెట్లు అధికంగా నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. 2014 నుంచి 2024 వరకు పదేండ్లలో రాష్ట్రంలోని వివిధ రైలు ప్రాజెక్టుల అభివృద్ధి కోసం మొత్తం రూ.41,677 పెట్టుబడి పెట్టామన్నారు. తెలంగాణలో రైల్వే నెట్‌వర్క్ వందశాతం విద్యుదీకరణ చెందిందన్నారు. రైల్వే భద్రతలో భాగంగా కవచ్ ఏర్పాటులో కూడా రాష్ట్రమే ముందంజలో ఉందనీ, కవచ్ అభివృద్ధి కేంద్రం సికింద్రాబాద్‌లో ఉ ందని వివరించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 1,465 కిలోమీటర్ల కవచ్ వ్యవస్థ ఏర్పాటుచేయబడిందనీ, తాజాగా కవచ్ 4.0 వెర్షన్ కోసం ట్రయల్స్ జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే ఆరేండ్లలో దేశవ్యాప్తంగా మొత్తం రైలు నెట్‌వర్క్‌లో కవచ్‌ను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో ఏడు జిల్లాల నుంచి తొమ్మిది స్టాప్‌లతో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మొత్తంగా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా 50 కొత్త నమో భారత్ రైళ్లు, 200 వందే భారత్ రైళ్లు, 100 కొత్త అమృత్ భారత్ రైళ్లకు ఆమోదం లభించిందనీ, ఈ రైళ్ల రాకపోకలను ఎప్పటికప్పుడు ప్రకటిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడువేల కిలోమీటర్ల మేర పాత ట్రాక్‌లను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ముఖ్యమైన రూట్లలో 160 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపేలా రైల్వేట్రాక్‌లను అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించామనీ, మరొకొన్ని మార్గాల్లో 130 కిలోమీటర్లు, మరికొన్ని చోట్ల 100 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపేలా ట్రాక్‌ల సామర్థ్యాన్ని పెంపొంది స్తున్నామని చెప్పారు.



## మహిమాన్వితం
# ఈలక్ష్మీనరసింహుడు..

ఈనెల 5నుంచి బ్రహ్మోత్సవాలు..

8లో..

# నేడు అసెంబ్లీ ప్రత్యేక భేటీ



- ఉభయసభల్లో కులగణన, ఎస్సీ వర్గీకరణపై చర్చ
- 10 గంటలకు క్యాబినెట్, 11 గంటలకు శాసనసభ, మండలి భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై మంగళవారం శాసనసభ, శాసనమండలిలో చర్చించను న్నారు. ఇందుకోసం ఉదయం 11 గంటలకు ఉభయ సభలు ప్రత్యేకంగా భేటీ కానున్నాయి. అంతకు ముందు ఉదయం 10 గంటలకు క్యాబినెట్ సమావేశమై కులగణన, ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికలపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో బీసీ జనాభాను లెక్కించిన ప్రభుత్వం ఆ తరగతులకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. మరో కీలకమైన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం దానిపై చర్చించేందుకు సిద్ధమైంది. ఒకవేళ బీసీలకు ప్రభుత్వపరంగా స్థానిక సంస్థల్లో విద్య, ఉద్యోగాల పరంగా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసి ఎలాంటి ఇబ్బంది లేకపోతే యథావిధిగా ముందుకు వెళ్లాలని సర్కారు భావిస్తున్నది. సమగ్ర ఇంటింటి సర్వే పేరిట కులాల వారీగా ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులపై సర్వే నిర్వహించిన ప్రణాళికా విభాగం.. సంబంధిత నివేదికను ఈ నెల 2న ఉత్తమ్ కుమార్‌రెడ్డి సారథ్యంలోని మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించింది.

మిగతా 7లో..

# 'స్థానికం'లో సత్తా చాటుతాం

- బీసీలపై సర్కార్‌కు చిన్నచూపెందుకు?.. రేవంత్..
- మీరు చెప్తున్న లెక్క సరైనదేనా?
- బీసీల విషయంలో వెనక్కి తగ్గిన రాహుల్ : ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీసీ గణనపై కాంగ్రెస్ సర్కార్ కాకి లెక్కలు చెబుతోందని, బీసీలపై ఎందుకింత చిన్నచూపు? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్‌ను పెంచేందుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని, బీసీలకు శాశ్వత ప్రయోజనం కలిగేలా సుదీర్ఘ చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంతోపాటు కరీంనగర్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. అనంతరం పెద్దపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావే శంలో ప్రసంగించారు. రిజర్వేషన్ల విషయంలో 'మేమెంత ఉంటే... మాకంత వాటా' అని నినదిం చిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ.. ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని నిలదీశారు. ప్రస్తుతం ప్రకటించిన సర్వే లెక్కల ప్రకారమైనా 46.30శాతం బీసీలు,

మిగతా 7లో..



TIMES OF VARTHA (04-02-2025)MA_times of varha main (13-2).qxd 2/4/2025 6:26 AM Page 2

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007 తెలుగు దిన పత్రిక www.timesofvartha.com

జనరల్ న్యూస్ GENERAL NEWS

మంగళవారం, 04-02-2025



## మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు

### జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్‌గా పి.రాంబాబు



తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త

వచ్చే వేసవిలో ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా ఇప్పటి నుండి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అదనపు రెవెన్యూ అధికారి పి.రాంబాబు అన్నారు. సోమ వారం తిరుమలగిరి పుర పాలక సంఘ కార్యాలయంలో మున్సిపాల్టీ ప్రత్యేక అధికారి జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ పి.రాంబాబు అన్నారు.పురపాలక సంఘ కార్యాలయ విభాగాధిపతులతో అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2024-2025 ఆస్తి పన్ను నీటి పన్ను మరియు వాణిజ్య, వ్యాపార పన్ను ,ట్రేడ్ లైసెన్స్100% వసూళ్లు చేయవలసినదిగా ఆదేశించారు.యల్ఆర్ఎస్ స్కీమ్ కు సంబందించి మొత్తం ధరఖాస్తులను ఆన్లైన్ పూర్తి చేయవలసినదిగా అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. వార్డులలో పరిశుద్య సిబ్బంది ప్రతిరోజూ ఉదయం పారిశుద్యం పనులు చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశములో పురపాలక సంఘ కమీషనర్ బి.యాదగిరి,శానిటరీ ఇన్స్పెక్టర్, విభాగముల విభాగాధి పతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### భారీ ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ మాదిగ జర్నలిస్టుల ఫోరం ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి తెలంగాణ తల్లి విగ్రహం భారీ ర్యాలీ, వరకు ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7 న హైదరాబాద్ నడిబొడ్డున కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మాదిగ జర్నలిస్టులు పిలుపునిచ్చారు. భారీ సాంస్కృతిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ తుంగతుర్తి మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా తో పాటు మాదిగ జర్నలిస్టులు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలో ప్రజాసంఘాలు కుల సంఘాలు సంఘీభావం తెలపడం చారిత్రాత్మకమన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడంతో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ భారీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ శంకరం డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండగడుపుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు ఎల్లయ్య,పోతురాజు వెంకన్న, ఇరుగు సైదులు, తడకమల్ల రవికుమార్,వంగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండగడుపుల శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్, నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక వీరమల్లు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల అంబేద్కర్, నూతనకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాం, పోలేపాక అంజయ్య,ఆకారపు సైదులు, సామాజిక ఉద్యమ నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, కత్తుల నరేష్, మంగళపల్లి ఆనందరావు,కొండగడుపుల నవీన్, బొంకూరి నవీన్, లక్ష్మీకాంత్, రవిశంకర్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి



తిరుమలగిరి/ టైమ్స్ ఆఫ్ వార్త

తెలంగాణ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం పట్టణం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళీ,రాష్ట్ర నాయకులు మేనా వెంకన్న సహకారం తో బిసి సంక్షేమ సంఘం సూర్యపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం మర్యాద పూర్వకముగా కలిశారు. రాష్ట్రం లోని చేనేత కార్మికుల సంక్షేమం కొరకు నేతన్న పొదుపు అభయహస్తం, నేతన్న భరోసా, నేతన్న భద్రత వంటి పథకాలు ఫిబ్రవరి 1వ తేదీ నుండి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిఓ జారీ చేయడాన్ని స్వాగతిస్తూ ధన్యవాదాలు తెలిపి స్థానిక చేనేత సంఘం మండల పరిధిలోని పద్మశాలి సంఘాల పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.మంత్రి తుమ్మల ఈ కార్యక్రమం లో చేనేత సంఘ నాయకులు వంగరి సోమకృష్ణ, వెంగలి మధు, వంగరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి







### ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు

### విజయవంతంగా ముగిసిన సీనియర్ మహిళ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు పిలుపునిచ్చారు. ఈనెల 1, 2 తేదీలలో ఆర్మూరులోని మినీ స్టేడియం, జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ క్రీడా మైదానంలో జరిగిన 11వ సీనియర్ రాష్ట్ర సాఫ్ట్ బాల్ మహిళల ఛాంపియన్షిప్ ఫైనల్ మ్యాచ్ కు ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి హాజరై గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలలో రాణించాలనీ, గెలుపొందిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో వచ్చే సంవత్సరం కూడా విజయం సాధించాలని సూచించారు. ఓటమి చెందిన క్రీడాకారులు భవిష్యత్తులో వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకొని విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు. అంతేకాకుండా ఈ పోటీ ప్రపంచంలో క్రీడలతోపాటు మహిళలు అన్ని రంగాల్లో పట్టు సాధించాలన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కె. శోభన్ బాబు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుప్పాల లక్ష్మీ నరసయ్య, రాష్ట్ర ఒలంపిక్ అబ్జర్వర్ లింగయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, ఆర్మూర్ రోటరీ అధ్యక్షుడు రాజేష్, చార్టెడ్ అకౌంట్ రాజశేఖర్, టిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గంట అశోక్, పిఆర్టియు జక్రాన్ పల్లి మండల అధ్యక్షుడు గోపి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు కోపూరి సంగీతరావు, జైడి రాజ్ కుమార్, మర్కంటి సుజాత, బీసీ సంఘ నాయకులు వేంపల్లి శేఖర్, సీనియర్ స్కూల్ అసిస్టెంట్ విట్టల్, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ వి. మౌనిక, హెచ్. అనికేత్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.నిజామాబాద్ జట్టుకే సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ రెండు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ తో ఆర్మూర్ ప్రాంతం పండుగ వాతావరణ సంతరించుకుంది. ఫైనల్ మ్యాచ్ లో నిజామాబాద్ జిల్లా జట్టు సిద్దిపేట జట్టుపై 6-0 పరుగుల తేడాతో ఏకపక్షంగా విజయం సాధించి జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకుంది. ద్వితీయ స్థానంలో సిద్దిపేట జట్టు నిలిచింది. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్లో హైదరాబాద్ జట్టు అదిలాబాద్ జట్టుపై 10-01 పరుగుల తేడాతో గెలుపొంది హైదరాబాద్ మూడవ స్థానాన్ని దక్కించుకుంది.

## శంకర్‌పల్లి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శిశు మందిర్ స్కూల్ లో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవరణలో మూడు అడుగుల ఎత్తు, రెండున్నర క్వింటాళ్ల బరువు గల నూతన సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 55 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డా. జయ ప్రకాష్,రామ్మోహన్, కార్యదర్శులు శ్రీపాల్ రెడ్డి,గోపాల్,కోశాధికారులు విశ్వనాథ్, దిలీప్, సాంగ్ పెద్దలు సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, జిల్లా సహా కార్య వాహ నర్సింలు,నాగిరెడ్డి,అచ్చిరెడ్డి,కనకయ్య, పాఠశాల మాతాజీల బృందం, పోషకులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం తిరుమలగిరి ఎక్రోస్డ్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడానికి తుంగతుర్తి నియోజకవర్గంలోని మాదిగలు పెద్ద ఎత్తున ప్రతి ఇంటి నుంచి డప్పు తీసుకొని స్వచ్ఛందంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని హైదరాబాదుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు పోతరాజు సురేష్ మాదిగ,డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు కందుకూరి రవి మాదిగ,డప్పు కళాకారుల సంఘం మండల ఉపాధ్యక్షులు జేరుపోతుల శ్రీకాంత్ ,డప్పు కళాకారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి ఎల్లయ్య,కందుకూరి కమలాకర్, జేరిపోతుల కొండయ్య, గోపాల్ దాస్ రంజిత్, పూలబండి బాబురావు,సుంకరి లింగయ్య, పోతరాజు సైదులు, కొమ్ము నరసయ్య ,ఫతేపురం వెంకన్న, వనగండ్ల అంజయ్య,కందుకూరి యాదగిరి, కపిల్, నక్కల వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేయి గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక మహా భారీ ప్రదర్శన

### జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం రామకృష్ణ పురం గ్రామంలో గద్దల అనిల్ మాదిగ అధ్యక్షతన ఫిబ్రవరి 7 వ తారీఖున హైదరాబాద్ లో జరుగు వేయి గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక ప్రదర్శనకు గ్రామం నుంచి ప్రతి ఒక్కరూ రావాలని ప్రదర్శనను జయప్రదం చేయాలని, మాదిగల యొక్క ఉనికిని ప్రస్తుత పాలకులకు తెలిసే విధంగా చాటి చెప్పాలని ఎస్సీ వర్గీకరణ సాధనలో రామకృష్ణాపురం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి వేర్పుల హరికృష్ణ,మండల ఉపాధ్యక్షులు గద్దల అనిల్ మాదిగ ,గ్రామ పెద్దలు యువకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం..



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

వసంత పంచమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని నాగులవంచ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల చేత గ్రామ కార్యదర్శి బుద్దేచిరంజీవి, పల్లె దవాఖానా డాక్టర్ వేణు మాధవ్ లు పలక పట్టించి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలకు రాగి బిస్కెట్స్ అందించి వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏ యన్ యం లు సుజాత,నరసమ్మ,అంగన్వాడీలు మురికీపూడిమణి, మిట్టపల్లి చంద్రకళ, పడిశాల సుజాత, ఆయాలు,,ఆశాలు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఏకగ్రీవంగా కమిటి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య నేరడ గ్రామ శాఖ 10 మందితో కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చిర్రా ధనలక్ష్మి ,కార్యదర్శిగా శీలం రాజ్యం, మరో 8 మంది సభ్యులుతో కలిపి కమిటీ ఏర్పాటు. మట్టా కాలమ్మ,పెరిక అచ్చమ్మ, పగిళ్లపల్లి రాఘవులు, అన్నపురెడ్డి కనకమ్మ, షేక్ తాహేరా, గోగుల నాగేంద్రమ్మ, గునుగుంట్ల నక్షత్రం, అన్నపురెడ్డి లక్ష్మి తదితరులు.

## మేధా సరస్వతి ఆలయ వార్షికోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం లోని పెంటా ఖుర్ద్ గ్రామంలో శ్రీ మేధా సరస్వతి అమ్మవారి ఆలయ 20వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఆలయంలో మహిళలు సామూహిక లక్ష కుంకు మార్చన కార్యక్రమం నిర్వహించారు.వసంత పంచమిని పురస్కరించుకొని ఆలయం లో తెల్లవారు జామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మ వారిని ఏకాదశ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.అమ్మవారిని ప్రత్యేకమైన పుష్పాలతో అలంకరించారు.మహాయజ్ఞం నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం అన్నదాన నిర్వహించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టు బడిన కోటగిరి గ్రామానికి చెందిన దత్తాత్రి ని న్యాయస్థానం లోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచగా ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని బోధన్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 04-02-2025


## ఎడపల్లిలో కన్నులపండువగా గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని పులి చెరుకట్టపై నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు స్థానిక గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు.గత మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, యజ్ఞహోమ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గంగాదేవి విగ్రహ ప్రతిష్టాపన చేశారు.ఈ సందర్భంగా ఎడపల్లి గంగమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు దుబ్బాక గంగాధర్ మాట్లాడుతూ...ఈ రోజు గ్రామ ప్రజలకు ఎంతో శుభదినం అని, పులి చెరువు కట్టపైన గంగమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించడం జరిగిందని అన్నారు. ప్రజలకు గంగమ్మ తల్లి దీవెనలు ఉండాలని కోరారు. గంగమ్మ నూతన ఆలయాన్ని నిర్మించి గంగమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్టించి వివిధ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఉదయం 9గంటలకు యాగశాల ప్రవేశం,అఖండ దీపారాధన, అంకురారోపన.దేవి గ్రామ ప్రదక్షిణం,గణపతి పూజ, పుణ్యాహవాచనము, షోడశ మాతృక, నాంది శ్రాద్ధం, నవగ్రహ పూజ, వాస్తు దేవత పూజ, సర్వతోభద్రమండల పూజ, అగ్ని ప్రతిష్టా ఆవాహిత దేవత హవనము,జలాధివాసము అవాహిత దేవతార్చన,తీర్థ ప్రసా ద వితరణ



కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. నేడు అమ్మ వారికి ఓడి బియ్యం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది అని,5న బుధవారము బోనాల కార్యక్ర మముతో అమ్మ వారి మహోత్సవ కార్యక్రమాలు ముగు స్తాయని ఆయన పేర్కొన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. గంగ దేవీ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి శ్రీరామ మఠం వంశజులు, చిలుకూరి శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరాం మహారాజ్,ఆలయ కమిటీ అధ్యక్షుడు దుబ్బా



క గంగాధర్, సెక్రటరీ ఊరడి శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ సుమన్, సందీప్,కోశాధికారి దుబ్బాక సాయిలు, రాజయ్య, సభ్యులు పల్లికొండ గోపి,చింతల నడిపి లక్ష్మణ్, అంబం హన్మంతు, రెంజల్ మల్లేష్,మాజీ జడ్పి వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి గుంజరి మనీషా రెడ్డి,నాయకులు కందగట్ల అంబయ్య, మచ్చూరి గంగాధర్, మోస్రా సాయి కుమార్, గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలి

జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో రాత్రి జరిగిన తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య గ్రామ శాఖ మహాసభలో జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి మాట్లాడుతూ గ్రామాలలో మహిళల పట్ల జరుగుతున్న దాడులను పిల్లలు డ్రస్సు మత్తు పానీయాలు చెడు అలవాటులో బానిసలై వారి యొక్క జీవితాన్ని చిన్నవయసులో మృతి చెందుతున్నారు. ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలి. చిన్న వయసులో బాల్యవివాహాలు వల్ల వాళ్ళ అనేక ఆరోగ్య సమస్యలు వారికి అవగాహన లోకం వల్ల భార్య భర్తల మధ్య సఖ్యత లేకుండా ఎన్నో కుటుంబాలు వివిధ రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ,జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు పోటు కళావతి, సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు ,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి, సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శిలు మట్టా రవి, కె బాబీ ,గోగుల ఆది, పెరిక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా శ్రీనివాస్..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలురా మండలానికి ఇంచార్జ్ ఎంపీడీవోగా శ్రీనివాస్ ను నియమిస్తూ ఇటీవల అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరించే కృషి చేస్తానని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## దోమల నివారణ చర్యలు చేపట్టండి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో విపరీతంగా పెరిగిపోయిన దోమల వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని నివారించే విదంగా చర్యలు చేపట్టాలని సోమవారం బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. దోమల వలన డెంగ్యూ ,మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వ్యాపించి ఆసుపత్రుల పాలవుతున్నారని వివరించారు.వెంటనే ఫాగ్ మిషన్ ద్వారా దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ,రవి శంకర్ ,తోఫిక్ పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్సుల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## బోధన్ లో పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో సోమవారం మున్సిపల్ అధికారులు పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వ హించారు. బకాయిల వసూళ్లకు ఎనిమిది బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ మాట్లాడుతూ..3కోట్ల 81లక్షల 61వేలు బకాయి ఉన్నట్లు తెలిపారు. వాణిజ్య, వ్యాపార దుకాణ సముదాయలు, గృహల వారు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలు పన్ను చెల్లించడం లేదా..?





### బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై వివక్ష ఎందుకు...?

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను ప్రశ్నించిన నుడా చైర్మన్ కేశ వేణు

### అంబేద్కర్ విగ్రహానికి నివాళి, ప్రధాని మోడీ, మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మ దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు నిరసనగా పిసిసి ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పులాంగ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. అనంతరం కేశ వేణు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణాకు నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిందనీ, తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా అని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచి బీజేపీ ఎంపీలు ఇద్దరు మంత్రులు తెలంగాణాకు నిధులు తేవాలనీ, జిల్లాకు పసుపు బోర్డు కేటాయించారు కానీ ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేని ఎంపీ అరవింద్ తన మొఖం ఎక్కడ పెట్టుకుని నిజామాబాద్ లో తిరుగుతాడు అని కేశ వేణు ప్రశ్నించారు.తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు.. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.. యాబై లక్షల కోట్ల రూపాయలు రాబోయే ఆర్థిక సంవత్సరానికి దేశం కోసం ఖర్చు చేస్తామని రాజ్యాంగ విధానాలకు సాక్షిగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు నిధులు లేకపోవడం సిగ్గుచేటు అని, తెలంగాణ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ప్రతి ఒక్కరు తెలంగాణ ప్రజలు లక్ష అరవై కోట్ల రూపాయలు పన్ను కడుతున్నారు. కానీ బడ్జెట్ లో నిధులు కేటాయించక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణకు రావాల్సిన వాటా రాకపోవడం తో నిరసన తెలుపుతున్నామని, దేశంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చేస్తున్న పనులను ఖండిస్తున్నాం అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 8 మంది ఎంపీ లను బీజేపీకి గెలిపిస్తే ఒక్కరు కూడా తెలంగాణకు నిధులు తీసుకు రాలేదని, బీజేపీ ఎంపీలు ఇద్దరు మంత్రులు తెలంగాణకు నిధులు తెచ్చే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. మీడియా సోదరులు ఈ విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, పిసిసి కార్యదర్శి రామకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, అబుద్ బిన్ హందాన్, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఉబేద్ బిన్ హందాన్, లవంగ ప్రమోద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ప్రమోద్, వినయ్, జగడం సుమన్, గడుగు రోహిత్, సకినాల శివకుమార్ మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, విజయలక్ష్మి, గాజుల సుజాత, మలైకా బేగం, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో బోధన్ పోలీసుల ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఇటీవల రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో బోధన్ డివిజన్ కు చెందిన పోలీస్ క్రీడాకారులు బహుమతులను గెలుచుకున్నారు. వీరిని బోధన్ ఏసిపి శ్రీనివాస్,సీఐ వెంకట్ నారాయణ అభినందించారు.టేబుల్ టెన్నిస్ లో బోధన్ పట్టణానికి చెందిన ఏఎస్ఐ గంగా ప్రసాద్ బ్రౌన్ మెడల్ సాధించారు. కోటగిరి పోలీస్ స్టేషన్ కు చెందిన అరుణ్ కుమార్ కరాటే లో గోల్డ్ మెడల్ ను గెలుచుకున్నారు. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నరేందర్ కు జూడో,రెజ్లింగ్,స్విమ్మింగ్ లో మూడు బ్రౌజ్ మెడల్స్ లను గెలుచుకున్నారు. స్విమ్మింగ్ లో రుద్రూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన అఫ్సర్ ఒక గోల్డ్ మెడల్ ,రెండు సిల్వర్ మెడల్స్, ఒక బ్రోన్ మెడల్ను గెలుచుకున్నారు.రన్నింగ్ లో పట్టణానికి చెందిన సాయి కృష్ణ గోల్డ్ మెడల్ ను గెలుచుకున్నారు. బాసర జోన్ పరిధిలో 141మంది క్రీడాకారులు పాల్గొని 38 మెడల్స్ ని సాధించారు. కరీంనగర్ లో జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో బోధన్ డివిజన్ కు చెందిన పోలీస్ క్రీడాకారులు పది మెడల్స్ ను గెలుచుకున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు.

## ఆజాద్ హిందు యూత్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలోని అజాద్ హిందూ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా ఉత్నూర్ పాఠశాలలో సరస్వతి విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతి 2005-06 బ్యాచ్ విద్యార్థులు జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2013లో సరస్వతి విగ్రహం నిర్మిం చారు. అందుకు గాను ప్రతి సవంత్సర వసంత పంచమి రోజు పూజ నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ శివపటేల్, శ్రీధర్, ప్రవీణ్, రాజశేఖర్,రాజు, ప్రవీణ్, పరమేష్, రమేష్, రాజేందర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 141 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 141 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సందర్భగా డీ-వార్మింగ్ డే ను పురస్కరించుకుని జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తవక్కల్ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని తవక్కల్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తవక్కల్ గ్రూప్ ఆఫ్ పాఠశాలల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ హాజరై, ముందుగా సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం పిల్లలచే అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని వసంత పంచమి పండుగ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలు మంచిగా చదువుకొని, ఉన్నత స్థానంలో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

TIMES OF VARTHA (04-02-2025)MA_times of varha main (13-2).qxd 2/4/2025 6:26 AM Page 4



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అంతర్జాతీయ స్థాయి 'సరస్వతీరాజ్ హరిదా' కవితలు, కథల పోటీలకు ఆహ్వానం

**మొదటి విజేతకు రూ. 10వేల నగదు, తరువాత 10 ఉత్తమ కథలు, కవితలకు ₹1000 చొప్పున నగదు బహుమతులు**

**వివరాల కోసం 9030033331 నంబర్ కు ఫోన్ చేసి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో, నవ్య భారతి గ్లోబల్ విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో అంతర్జాతీస్థాయి "సరస్వతి రాజ్ హరిదా" తెలంగాణ భాషలో కవితలు, కథల పోటీలకు సంబంధించిన కరపత్రాలను నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో ప్రముఖ వైల్డ్ ఫోటోగ్రాఫర్, నవ్య భారతి గ్లోబల్ స్కూల్ అధినేత క్యాతం సంతోష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ పోటీలో పాల్గొని కవులు, కవయిత్రులు, రచయితలు, రచయితలు తెలంగాణ భాషలోనే రచనలు చేయాల్సి ఉంటుందని, మే 30వ తేదీ లోపు ఘనపురం దేవేందర్, ఇంటి నెంబరు 9-8-9, గాజుల్పేట్ నిజామాబాద్, తెలంగాణ, 503001 చిరునామాకు తమ రచనలను పంపాలని కోరారు. పోటీల వివరాల కోసం 9030033331 నెంబర్కు వాట్సప్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. మొదటి ఉత్తమ కవితకు రూ.10వేల నగదు బహుమతి, తరువాతి తొమ్మిది ఉత్తమ కవితలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు పురస్కారాలు, మొదటి ఉత్తమ కథకు పదివేల రూ. 10వేల నగదు బహుమతి, తరువాత తొమ్మిది ఉత్తమ కథలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు పురస్కారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ 4న నిర్వహించే హరిదా రచయితల మహాసభలో కవి కథకుల సమ్మేళనంతో పాటు పురస్కారాల ప్రదాన సభ ఉంటుందని ఆయన వివరించారు. తెలంగాణ భాషలో మరింత సాహిత్యం రావాలన్న సంకల్పంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో తెలంగాణ భాషలో తొలి కవితా సంకలనాన్ని వెలువరించిన కవి పంచ రెడ్డి లక్ష్మణ, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జైళ్ళలో నైపుణ్యాలు పెంపొందించుకొంటే పునరావాసంకు కొదవుండదు



జైళ్ళశాఖ డిజి సౌమ్య మిశ్రా



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వృత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం ద్వారా ఖైదీల సంస్కరణ, పునరావాసంలో ఇలాంటి ఉత్పదక యూనిట్లు ఎంతగానో ఉపయోగ పడుతాయాని తెలంగాణ రాష్ట్ర ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డా.సౌమ్య మిశ్రా పేర్కొన్నారు. నిజామాబాద్ సెంట్రల్ జైలును సోమవారం ఆమె సందర్శించారు. నిజామాబాద్ కేంద్ర కారాగారంలో నూతన చేనేత యంత్రం యూనిట్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా డిజి సౌమ్య మిశ్రా మాట్లాడుతూ... వివిధ సందర్భాల్లో దోషి ఖైదీలుగా , అండర్ ట్రయల్ ఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్న కాలంలో నైపుణ్యం కోసం వృత్తి విద్యలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తద్వారా బయటకు వెళ్లిన వారు దర్జాగా తమ నైపుణ్యం కు సరిపడా వృత్తులు నిర్వహించుకొని ఆర్థికంగా బలోపేతం కావొచ్చని అన్నారు. వరంగల్ రేంజ్ సెంట్రల్ జైలుని మూసివేసిన తరువాత జైలులోని చేనేత యంత్రాల యూనిట్ ని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడంజరిగిందని అన్నారు. నిజామాబాద్ జిల్లా జైలుని 2021లో కేంద్ర కారాగారం గా మార్చి అందులో స్టీల్ ఇండస్ట్రీ యూనిట్, ప్రింటింగ్ ప్రెస్ యూనిట్, టైలరింగ్ యూనిట్, ఫినాయిల్ యూనిట్లను నిర్వహించడం జరుగుందన్నారు. జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు చేపట్టిన తాను వీవింగ్ యంత్రాలను చర్లపల్లి జైలు నుంచి నిజామాబాద్ కు తరలించి నిజామాబాద్ సెంట్రల్ జైలులో వీవింగ్ యూనిట్ ఏర్పాటుకు సిఫార్సు చేశానన్నారు. ఈ యూనిట్ ద్వారా దోషి ఖైదీలు, అండర్ ట్రయల్ ఖైదీల దుస్తులు, టవల్స్, న్యాప్కిన్లు, బెడ్ షీట్లు మొదలైన వాటిని ఉత్పత్తి చేయడం జరుగుతుందని, ఇవి వరంగల్ పరిధిలోని అన్ని జైళ్లకు పంపిణీ చేయబడతాయన్నారు. అంతేకాకుండా ప్రజలకు సైతం విక్రయించబడతాయన్నారు. ఈ యూనిట్లో 13వీవింగ్ యంత్రాలతో 26మంది ఖైదీలకు ఉపాధి కల్పించనున్నామన్నారు. సారంగపూర్ జైలు సందర్శన అనంతరం ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ శివారులోని అలీసాగర్ ఉద్యాన వనాన్ని సందర్శించారు. అలీ సాగర్రిజర్వాయర్లో గల బోటింగ్ ఎక్కి రిజర్వాయర్ ను సందర్శించారు. అలాగే కొండపై గల హరిత రెస్టారెంట్ పై నుండి భారత దేశ ఆకారంలో గల అలీసాగర్ రిజర్వాయర్ ను వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. డీజీ వెంట వరంగల్ రేంజ్ డిఐజి ప్రిజన్స్ ఎం సంపత్, నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమీషనర్ సింధు శర్మ, ట్రైనీ ఐపీఎస్ పి సాయికిరణ్ సూపరింటెనెంట్ ఆనందరావు ఏసీపీలు సీఐలు ఎస్సైలు తదితరులు ఉన్నారు.

## రాజారాం దుబ్బలో ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండలం కేంద్రంలోని తడ్కోల్ గ్రామ రాజారాందుబ్బ ,బాన్సువాడ టౌన్ గ్రామలో మాదిగ ఉపకులము ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సదనకై ఫిబ్రవరి 7నా పద్మశ్రీ మందకృష మాదిగ అద్వర్యంలో. భారీ సాంస్కృతిక ప్రదర్శనం వేల గొంతులు లక్ష డ ప్పులు పోస్టర్ విడుదల చేసారు,ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఇంచార్జ్ బంగారు రవి బీర్కూర్ మండలం అద్యక్షులు రాచకొండ గంగాదర్ ఉద్ది అమర్, రమేష్, సిద్దరయ్య,,రాములు, పలుగొన్నారు

## ఎమ్మార్పీఎస్ బహిరంగ సభ గోడ ప్రతుల ఆవిష్కరణ...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం కేంద్రంలోని విరాపూర్,దుబ్బ గ్రామలోమాదిగ ఉపకులము ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ సదనకై ఫిబ్రవరి 7నా పద్మశ్రీ మందకృష మాదిగ అద్వర్యంలో. భారీ సాంస్కృతిక ప్రదర్శనం వేల గొంతులు లక్ష డ ప్పులు పోస్టర్ విడుదల చేసారు,ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఇంచార్జ్ బంగారు రవి బీర్కూర్ మండలం అద్యక్షులు రాచకొండ గంగా రామ్,సాయిరాం ,రాములు, వీరేశం, తధితులు పలుగొన్నారు

# సమాచార హక్కు చట్టం 2005 పైన ఉచిత శిక్షణ





అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ సలీం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి పట్టణంలోని సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ ప్రాంతీయ కార్యాలయం సోమవారం విద్యానగర్ కాలనీ కామారెడ్డిలో సమాచార హక్కుచట్టం 2005 పైన ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ సలీం తెలిపారు. ఈసందర్భంగా సలీం మాట్లాడుతూ.. సమాచార హక్కుచట్టం అమలై దాదాపు20 సంవత్సరాలు పూర్తవుతున్న కూడా ప్రజలలో ఈ చట్టంపై అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. అలాగే చాలా వరకు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు సమాచార హక్కుచట్టం 2005 పైన పూర్తిగా అవగాహన లేకపోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. గత ప్రభుత్వాలు ఈ చట్టాన్ని పూర్తిగా అణగదొక్కినది ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్నికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది మరియు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ మహిళ అధ్యక్షురాలు కుమారి షబానా బేగం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం దరఖాస్తు విధానం సెక్షన్ 6(1) మరియు మొదటి ఆపిల్ సెక్షన్ 19(1), రెండవ ఆపిల్ సెక్షన్ 19 (3) అలాగే సమాచారాన్ని ఇవ్వని అధికారులకు సెక్షన్ 18 (1)రాష్ట్ర సమాచార కమిషన్కు ఫిర్యాదు చేసినచో ప్రతిరోజు 250 రూపాయల చొప్పున 25 వేల వరకు సంబందిత అధికారికి జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్కు ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్ జిల్లా ప్రతినిధులు అన్వర్ గౌరీ, ఇక శ్రీనివాస్, చాకలి లింగం, జిల్లా మహిళా కార్యదర్శి ఎస్ జమున, జరీనా నౌ సీన్, సఫియా, రాబియా బేగం పాల్గొన్నారు.

## బిసిటియు మద్దతు మల్క కొమరయ్యకే

**బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్కా కొమరయ్యకే బీసీ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హొటల్లో బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లకై, బిసి లకు క్రమిలేయర్ విదానం రద్దు కొరకై, బిసి లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల కై, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావేత్త మల్క కొమరయ్యకు బిసిటియు మద్దతు తెలియజేశారు. ఈ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, రెంజర్ల నరేష్, బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, బిసిటియు నాయకులు కొట్టాల రామకృష్ణ, కొట్టూరు రమేష్, శంకర్ రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించాలని డీపీఓకు వినతిపత్రం అందజేత...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దీర్ఘకాలంగా తమకు వేతనాలు అందకపోవడం వల్ల తమ కుటుంబ పోషణ భారంగా మారిందని 5నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని కోరుతూ పంచాయతి రాజ్, గ్రామీణ ఉపాది కల్పనా శాఖలో గ్రామ స్థాయి మండల స్థాయిలలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు సోమవారం ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిల్లాలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ ఉపాది కల్పనా శాఖలో గ్రామాలలో,మండలాలలో పనిచేయుచున్న 97మంది కంప్యూటర్ ఆపరేటర్లకు దాదాపుగా 5నెలలుగా వేతనాలు అందడంలేదని దీని వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. అంతేకాకుండా తమ కుటుంబ పోషణ, పిల్లలస్కూల్ ఫీజులు, విధులు కుహాజరయ్యేందుకు పెట్రోల్ ఖర్చులతో పాటు బస్ ఛార్జీలు కూడా భరించలేని దయనీయమైన స్థితిలో ఉన్నామన్నారు. అలాగే తమపై ఆదారపడిఉన్న వృద్ధ తల్లి తండ్రుల, కుటుంబసభ్యుల పోషణ, వైద్య ఖర్చులు బరించలేక తీవ్రమైన అప్పుల్లో కూరుకు పోయి మానసిక వ్యధను అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి బకాయి వేతనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డీపీఓకు వినతి పత్రం అందించిన వారిలో జిల్లాలోని ఆయా మండలాల, గ్రామాల కంప్యూటర్ ఆపరేటర్ లు ఉన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాసరలో బాన్సువాడ భక్తులకు ప్రత్యేక వసతి



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాసరలో జిల్లా పోలీసు అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు బాన్సువాడ నుండి వెళ్లిన దీక్ష స్వాములకు, భక్తులకు ప్రత్యేక వసతి ఏర్పాట్లు చేశారు. శారదా ఉపాసకులు శ్రీ శ్రీ శ్రీ మంగళగిరి నరసింహ మూర్తి స్వామీజీ చేర్యాల ఆధ్వర్యంలో శ్రీ శారదా దీక్ష స్వాముల యజ్ఞం, మాల విరమణ కార్యక్రమాలు. ప్రత్యేక ఏర్పాట్లు కల్పించిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి శారదా సేవా సమితి పక్షాణ ధన్య వాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద సేవా సమితి బాన్సువాడ ప్రతినిధులు, మాలా ధరించిన దీక్ష గురుస్వాములు,స్వాములు,అమ్మవారి భక్తులు,మాత స్వాములు పాల్గొన్నారు.

## జాన్కంపేట్‌లో ఆలయ నిర్మాణానికి విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామశివారులో స్వయంభూగా వెలిసిన శివలింగం,నందీశ్వరుల విగ్రహాల స్థలంలో ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు రాగా, దీనికై భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. సోమవారం ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించే క్రమంలో గ్రామానికి చెందిన చిలుక నారాయణ 25బస్తాల సిమెంట్ ను ఆలయ నిర్వాహకులకు అందజేయగా, గ్రామానికి చెందిన ఆకారం బాలలింగం 5వేల రూపాయలను పురం చిన్నసాయిలు రూ.5వేలను, మట్టయ్య ఫారం కు చెందిన అల్లూరి సత్యనారాయణ రూ. 5116లను, కొత్తపల్లికి చెందిన అనంత సీతామాలక్ష్మి రూ. 5116 రూపాయలను ఆలయ కమిటీ కి అందజేశారు. యాదవ సంఘం తర్ప తరపున అగ్గు భూమన్న రూ.10వేలను అందజేశారు. ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు,భక్తులు సహకరించాలని చైర్మన్ ఉప్పు సురేష్ కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
04-02-2025
5

# విపత్తులు సంభవించిన సమయాల్లో ప్రజలకు అండగా నిలవాలి

## ఆపద మిత్ర శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు






**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలువాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమ్యూనిటీ వాలంటీర్లకు సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సూచనల మేరకు కలెక్టరేట్‌లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు ఇరవై రోజుల పాటు 'ఆపద మిత్ర' కార్యక్రమం పేరిట శిక్షణను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిపరంగా కానీ, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారికి ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్. డీ.ఆర్.ఎఫ్ బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించే కార్యక్రమానికి 2016 లో శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రయోగాత్మక దశగా దేశంలోని 30 జిల్లాలలో మొదటగా ఈ తరహా శిక్షణ అందించారని, దీనివల్ల మంచి ఫలితాలు రావడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలలో వాలంటీర్లను ఎంపిక చేసి ఆపద మిత్ర పేరిట శిక్షణ అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఎంతో కీలకమైనదని, అన్ని అంశాలను శ్రద్ధగా ఆకళింపు చేసుకోవాలని, విపత్తులు సంభవించిన సమయాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని హితవు పలికారు. ఏవైనా అంశాలు అర్థం కాకపోతే నిస్సంకోచంగా వాటి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆపద మిత్ర కార్యకర్తలకు మొదటి విడత శిక్షణ సమయంలో గుర్తింపు కార్డుతో పాటు, ధ్రువీకరణ పత్రం అందజేస్తారని, రెండవ దశ శిక్షణలో బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తారని, మూడవ విడత శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సుమారు 10 వేల రూపాయల వరకు విలువ గల ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పరికరాలను అందించడం జరుగుతుందని వివరించారు. భారీ వర్షాలు, అగ్ని ప్రమాదాలు వంటివి సంభవించిన సమయంలో ఎలా వ్యవహరించాలి, సీపీఆర్ ఎలా నిర్వహించాలి తదితర అంశాలను శిక్షణలో క్షుణ్ణంగా నేర్చుకోవాలని సూచించారు. తక్షణమే స్పందించి జాగ్రత్తలు తీసుకుంటే నష్టాన్ని నివారించవచ్చు.. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.., భూకంపం, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కానప్పటికీ అవి సంభవించిన సమయాలలో తక్షణమే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆపదమిత్ర కార్యకర్తలు ఎంతో గురుతర బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉన్నందున శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుకోని రీతిలో ఉపద్రవాలు సంభవించినప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ నష్ట నివారణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ సైనికులుగా సమర్ధవంతమైన పాత్రను పోషిస్తూ ఆపదమిత్ర కార్యక్రమానికి సార్ధకత చేకూర్చాలని పిలుపునిచ్చారు. ఎంత త్వరగా స్పందిస్తే, అంత ఎక్కువగా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా భారీ వర్షాలు కురిసినప్పుడు, భూకంపాలు, పేలుళ్లు వంటి విపత్తులు సంభవించినప్పుడు, ప్రమాదకర రసాయనాలు విడుదలైన సమాయాలలో ఎలా వ్యవహరించాలి, ఎలాంటి పరికరాలు వినియోగించాలి, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలను అగ్నిమాపక శాఖ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ ప్రదర్శనల ద్వారా ఇరవై రోజుల పాటు ప్రయోగాత్మకంగా శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి. పరమేశ్వర్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాలను సందర్శించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

వసంతపంచిమి సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీర్కూరు మండలం తిమ్మాపూర్శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం , కాసుల బాలరాజు , పోచారం శంభురెడ్డి .ఈ పూజ కార్యక్రమాలలో బాన్సువాడ నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,నాయకులు,భక్తులు, పాల్గొన్నారు.

# వసంత పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో అక్షరాభ్యాసం



**టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం**

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పిట్లంలో నేడు వసంత పంచమి పర్వదినం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు 100 మంది తల్లిదండ్రులు 30 మంది ఇతర విద్యార్థులు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా శ్రీ కోటరాజులు గారు రిజిస్టర్డ్ కమిటీ ఉపాధ్యక్షులు వసంత పంచమి విశిష్టతను గురించి అలాగే శిశు మందిర్ పాఠశాలల ఏర్పాటు విధానము తెలియజేయడం జరిగింది. వీరితోపాటు విద్వత్ సమితి కన్వీనర్ శ్రీ ఉడుగుల రాము గారు పాల్గొనడం జరిగింది పురోహితులు శ్రీ ఆనంద్ పంతులు నూతనంగా అక్షరాభ్యాసం చేసుకుంటున్నా విద్యార్థులకు అక్షర శ్రీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకి యజ్ఞంతో ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులకు మరియు ఆచార్యులకు పాఠశాల ప్రబంధ కారిని తరపున ఆచార్య బృందం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

# పలు అభివృద్ధి కార్యక్రమాలను, స్మశాన వాటికలను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపిహెచ్బి డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను, స్మశాన వాటికలను పరిశీలించారు... ముందుగా ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీలో పార్కును పరిశీలించి వాలీబాల్ కోర్టుగా అభివృద్ధి చేయాలని ..అనంతరం భగత్ సింగ్ నగర్..ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ లింక్ రోడ్డు అభివృద్ధి పరచాలని ఆదేశాలు జారీ చేశారు.. డైమండ్ ఎస్టేట్స్ లోని ఓపెన్ ప్లేస్ ఫ్లోరింగ్ పూర్తి చేసి దానీ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి బోర్వెల్ ఏర్పాటు చేయాలని సూచించారు.. అనంతరం, ఏడ వ ఫేస్ లోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను పరిశీలించారు ..ఇందులో భాగంగా ముస్లిం స్మశాన వాటికలో ముఖ ద్వార నిర్మాణం చేసి మౌలిక సదుపాయాలుకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు...అలాగే హిందూ..క్రిస్టియన్ గ్రేవియర్డ్ లలో కాంపౌండ్ వాల్ మరియు టాయ్లెట్లు ఏర్పాటు చేయాలని పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్మశాన వాటికలు, పార్కుల అభివృద్ధి కొరకు పనులు ప్రారంభించామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధిని కూడా ఆపేసి ఒక్క అడుగు కూడా ముందుకు పడకుండా చేస్తున్నారని అయినా కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలకి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని.. ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు సాయి బాబు చౌదరి, వెంకట రెడ్డి,పవన్, రాజేష్ రాయ్, పాతూరి గోపి, ప్రతాప్, పి ఎల్ ప్రసాద్,పంచ గంగేశ్వర్, సూర్య నారాయణ, మహిళా నాయకులు భవాని, భారతి,చంద్రకాంతమ్మ యునస్, అధికారులు..డి ఈ శంకర్..ఏ ఈ సాయి ప్రసాద్.. వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి..తదితరులు పాల్గొన్నారు..

# వివాహ మహోత్సవ శుభకార్యంలో పాల్గొన్న బోర్లం గ్రామ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ మండలం బోర్లం గ్రామానికి చెందినదారం బస్వారాజ్ కుమారుడు భరత్ రాజ్ శ్రీనిధిదంపతులపెళ్లివేడుకలు బాన్సువాడ పట్టణం ఎస్ ఎం బి పంక్షన్ హాల్లో లో జరిగిన పెళ్లి పంక్షన్ లో పాల్గొనీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన బోర్లాం గ్రామ నాయకులు బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింలు, బోర్లం మాజీ సర్పంచ్ కె. శ్రీనివాస్ రెడ్డి, బోర్లం గ్రామనాయకులు రాజేశ్వర్ గౌడ్ సి. హెచ్. రవి ,మన్నె చిన్న సాయిలు, గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, గడ్డం సతీష్ గౌడ్, డాక్టర్ సాయిలు, మన్నె నాగభూషణం, కే .భరత్ సేట్, సంగమేశ్వర్ సార్, సయ్యద్ సులేమాన్, వడ్ల వెంకటి, తదితరులు, పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఈ ఆలయా నిర్మాణం జరుగుతున్నప్పుడు వచ్చినప్పుడు నా వంతుగా అయ్యప్ప స్వామి వారికి సేవ చేస్తానని మాట ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం నా వంతుగా సేవ చేశానని అన్నారు. ఆలయానికి సంబంధించిన ఎటువంటి సహాయం అయినా చేస్తానని ప్రభుత్వంతో మాట్లాడి గుడికి అవసరమున్న సౌకర్యాలు అన్ని పూర్తి చేస్తానని అన్నారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారి సంఖ్యలో పాల్గొన్నారు

# నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

సోమవారం నాడు ప్రజావాణిలో భాగంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బాన్సువాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బాన్సువాడ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులకు రావలసిన నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని విధుల నుండి తొలగించిన ఇద్దరు మహిళా కార్మికులను పనిలోకి తీసుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో అతలాకుతల మవుతున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకపోవడం వలన కార్మికులు అనేక రకాలుగా ఆర్థిక ఆయన తెలిపారు. ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేయాలని ఆయన పేర్కొన్నారు.లేనియెడల ప్రత్యామ్నాయంగా ఆరోగ్యశ్రీ ఫండ్.నుండిజీతాలుచెల్లించేటట్లు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నల్ల గంగాధర్, కమ్మరి రాములు, హాస్పిటల్ కార్మికులు సంతోష్ గౌడ్, రేణుక, సురేఖ, గంగారం, కళ్యాణి, లక్ష్మణ్, సంగీత, కాశీరాం,, సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# మాదిగ భారీ సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో భారీ మాదిగ సాంస్కృతిక ప్రదర్శన వేల గొంతులు లక్ష డప్పులు పోస్టర్ని విడుదలచేయడంజరిగింది ఎం ఎస్ ఎఫ్. జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి మాదిగ,టేకుల సాయిలు, నసురుల్లాబాద్ మండల కన్వీనర్ ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మవురం శ్రీకాంత్లుమాట్లాడుతూ ఫిబ్రవరి 7న చలో హైదరాబాదు వేల గొంతులు లక్షల డప్పులులి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగాకోరడంజరిగింది. ఈ కార్యక్రమంలోదర్శన హనుమాన్లు, మైసయ్య, టేకుల సాయిలు, మైషయ్య, సాయిలు, గంగారాం, మోహన్, బీర్కూరు మండలానికి చెందిన బంగారు రవి, గంగాధర్, దేశభక్ సాయిలు, టేకుల పోచయ,చందు ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రతి ఒక్కరూ ముఖ్యంగా టీనేజ్ లో ఉన్నటువంటి ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ మౌనిక సూచించారు. సోమవారం జిల్లాలోని లక్షెట్టిపేట్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏర్పాటుచేసిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, ఆరోగ్యం విషయమై, పౌష్టికాహారం విషయమై విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆహారం తీసుకునే విషయంలో, దుస్తులు శుభ్రపరుచుకునే విషయంలో, చర్మవ్యాధులు విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీస్ కానిస్టేబుల్ ప్రవళిక మాట్లాడుతూ, టీనేజ్ లో ఆడపిల్లలు గుడ్ టచ్ గురించి, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని, టీనేజ్ లో, అపరిచితులైన అబ్బాయిలతో ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, భద్రంగా చదువుకోవాలని తెలిపారు. తాను ఏ విధంగా కష్టపడి ఉద్యోగం సంపాదించానో, సోదాహరణంగా వివరించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయని, అపరిచితమైన లింకుల వంటివి వచ్చినట్లయితే అప్రమత్తంగా ఉండాలని అపరిచిత టెలిఫోన్ కాల్స్ కు సైతం జాగ్రత్తగా ఉండాలని, ఈ విద్యార్థులందరూ తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురైనా, వ్యక్తిగతంగా తమకు ఫోన్ సమాచారం ఇచ్చినట్లయితే, తగు విధంగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు అడిగిన పలు సందేహాలకు డాక్టర్ మౌనిక, పోలీస్ కానిస్టేబుల్ ప్రవళిక సమాధానాలు చెప్పారు. ఈకార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కల్యాణి, వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వర రావు, కార్యక్రమం కోఆర్డినేటర్లు హెచ్ శ్రీలత, ఆర్ ప్రవీణ లు, ఇతర ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుంభమేళా తొక్కిసలాటపై గరంగరం

(మొదటి పేజీ తరువాయి)..

రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయం, సమానత్వ సూత్రాలను అణగదొక్కేందుకు ఉద్దేశపూర్వక ప్రయత్నం జరుగుతోందని తన నోటీసులో పేర్కొన్నారు. అయితే జీవో అవర్ ప్రారంభించే ముందు ధన్కర్ మాట్లాడుతూ రూల్ 267 కింద తొమ్మిది నోటీసులు వచ్చాయని, ఈ నోటీసులు మార్గదర్శకాలకు అనుగుణంగా లేవని, వాటిని తిరస్కరిస్తున్నట్టు స్పష్టం చేశారు. అనంతరం తొక్కిసలాట ఘటనపై యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

TIMES OF VARTHA (04-02-2025)MA_times of varha main (13-2).qxd 2/4/2025 6:26 AM Page 6



## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

జాతీయ నులు పురుగుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులందరూ ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారినీ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, వివిధ సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు అందరూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమన్వయంగా ఉంటూ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా 1 - 19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెన్డజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో, హాస్టల్స్ లో మతపరమైన పాఠశాలలు, కళాశాలల్లో ఈ అల్బెన్డజోల్ మాత్రలు అందించబడుతుందని తెలిపారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని తెలియజేసీ పాఠశాల ప్రార్థన సమయంలో, ఎస్ఎంసి సమావేశాల్లో, అంగన్వాడి మదర్స్ కమిటీ సమావేశాల్లో, న్యూట్రిషన్ డే కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన కలిగించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని ప్రైవేటు విద్యా సంస్థలు, కళాశాలల్లో కూడా ఈ అల్బెన్డజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ మాట్లాడుతూ అల్బెన్డజోల్ మాత్రలు పట్ల ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యానికి మంచిదని, ఈ మాత్ర వల్ల నులిపురుగులను, రక్తహీనతను నిర్మూలించి పోషకాహార గ్రాహ్యతను, ఏకాగ్రతను, హాజరు శాతాన్ని పెంచుతుందని, అన్ని పాఠశాలల్లో చేతుల శుభ్రతపై, వీధుల్లో దొరికే చిరుతిళ్లను తినకుండా నిషేధించాలని, భోజనం చేసిన తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి నమిలి తీసుకో నే విధంగా ప్రార్థన సమయంలో అవగాహన కలిగించాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా పిల్లలు అనారోగ్యం కారణంగా కానీ మరి ఏ ఇతర కారణాల వల్ల ఐన అల్బెన్డజోల్ మాత్రలు ఫిబ్రవరి 10వ తారీఖున వేసుకోనట్టయితే మాప్ అప్ డే నాడు అనగా ఫిబ్రవరి 17వ తారీఖున తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాఠశాలలోని ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా 100% విద్యార్థులు ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకునేలా బాధ్యత తీసుకోవాలని, అంగన్వాడి టీచర్లు వారి వద్ద ఉన్న రిజిస్టర్డ్, అన్ రిజిస్టర్డ్ పాఠశాల, కళాశాలకు వెళ్లని విద్యార్థుల జాబితా ఆధారంగా ఆల్బెండజోల్ మాత్రను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు అంకిత్, రెవిన్యూ కిరణ్ కుమార్, డి ఆర్ డి ఓ సాయ గౌడ్, ఆర్డీవో రాజేంద్ర కుమార్, మెప్మా పీడీ రాజేందర్ జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ రమేష్, డాక్టర్ రాజు, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, పిఓ డాక్టర్ వినీత్, జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బి. నాగోరావు, విద్యాశాఖ నుంచి విజయ భాస్కర్, ఆర్.బి. స్.కె మేనేజర్ సచిన్, డి హెచ్ ఈ ఘన్ పూర్ వెంకటేశ్వర్లు, కో ఆర్డినేటర్ వెంకటేశం, ఆర్.బి. స్.కె సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం కోసం జరిగే పోరులో భాగస్వామ్యం కావాలి : బొజ్జ సైదులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం**

ఆత్మ గౌరవం కోసం జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరూ సంకకు డప్పు వేసుకొని ఈ నెల 7 హైదరాబాద్ కు రావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ పిలుపు నిచ్చారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో రాష్ట్ర రాజధానిలో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్, వంగూరి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళా బృందం అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. ఎంఈ ఎఫ్ నాయకులు పరశురాములు, వెంకటేష్ ,రవి సోమ నరసయ్య సోమయ్య వెంకన్న ఉప్పలయ్య మురళి ప్రవీణ్ దిలీప్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మారుపేర్ల విజిలెన్స్ కేసులను పరిష్కరించాలి

### గోలేటి నుండి ప్రారంభమైన చలో కొత్తగూడెం పోరు యాత్ర




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

సింగరేణిలో మారు పేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని మారుపేర్ల సమస్యతో ఉద్యోగం రాని బాధితులు డిమాండ్ చేశారు. మా ఉద్యోగాలు మాకు కావాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో కొత్తగూడెం పోరు యాత్రను గోలేటి నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి మారుపేర్ల పరిష్కారం కొరకు అనేకసార్లు కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ లు, అన్ని కార్మిక సంఘాల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలు నుండి మారు పేర్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, తమను పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ఈ సమస్యలతో ఇటీవల శ్రీధర్ అనే కార్మికుడు చనిపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి మారుపేర్ల సమస్య వలన ఎంతోమంది ప్రాణాలు పోయే అవకాశం ఉందని, రోజు చస్తూ బతుకుతూ ఉండటం కన్నా సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయం ఎదుట ప్రాణాలు సైతం విడవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య, మారుపేర్లతో ఉన్నటువంటి పెన్షన్ సమస్య గల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని, తమకు మద్దతు తెలపాలని కోరారు. గోలేటి నుండి మొదలైన ఈ యాత్ర బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం, భూపాలపల్లి, మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం మీదగా కొనసాగుతుందన్నారు. కాగా వీరి పోరాటానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, వారితో కలిసి ఆందోళన కార్యక్రమంలో పాల్గొని, సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా సింగరేణిలో గెలిచిన సంఘాలు, కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈసమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు తిరుమల శ్రీనివాస్, లక్క శ్రావణ్, రామిండ్ల సందీప్, ఇంజపెల్లి ఓం ప్రకాష్, దుమ్మటి రాజు, జిల్లాల శ్రావణ్, ఈర్ల సతీష్, మాచర్ల నవీన్ కుమార్, సునీల్ రెడ్డి, పార్థపల్లి హరీష్, గాడిచేర్ల వెంకటస్వామి, కుమార్ యాదవ్, హిమబిందు, కొమరయ్య, కాసు బీరయ్య, ప్రదీప్ కుమార్, రమేష్, సతీష్ లు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**





జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ లతో కలిసి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సంబంధిత ప్రజలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఫిబ్రవరి 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినాన్ని జరుపుకుంటున్నామని, ఇందులో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెండెన్స్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాల పిల్లలకు మాత్రలు వేయడం జరుగు తుందని, జిల్లాలోని 910 అంగన్వాడీ కేంద్రాలలో సుమారు 35 వేల మంది పిల్లలు, 749 ప్రభుత్వ పాఠశాలలో 62 వేల 500 మంది పిల్లలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 188 ప్రైవేట్ పాఠశాలలలోని పిల్లలకు మాత్రలు తినిపించ డానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఐసిడిఎస్., విద్య, కళాశాల విద్య, గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను సమన్వయం చేసుకుంటూ, జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల లోపం నుండి పిల్లలను కాపాడు కునేందుకు సకాలంలో ఆల్బెండజోల్ మాత్రలు అందించడం జరుగు తుందని, ఈ మాత్రలను బాగా నమిలి శుభ్రమైన త్రాగు నీటితో తీసుకోవాలని సూచించారు. వికారం, స్వల్ప కడుపు నొప్పి, వాంతులు, విరేచనాల పరిస్థితి నుండి పిల్లలను కాపాడుకునేందుకు ఈ మాత్రలు అందించడం జరుగు తుందని తెలిపారు. ఆశ, అంగన్వాడి, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యులు, జిల్లా అధికారులు సమన్వయంతో కృషి చేసి నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. 1 నుండి 2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మాత్ర సగభాగం పొడిలా చేసి ఇవ్వాలని, పై వయస్సు గల పిల్లలందరూ ఒక టాబ్లెట్ నమిలి తినేలా వివరించాలని సూచించారు. మాత్ర తీసుకోవడం తప్పిపోయిన పిల్లలకు ఫిబ్రవరి 17న మరల మాత్రలు అందించడం జరుగుతుందని, కార్యక్రమ నిర్వహణ కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అనిత, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పూదరి సునీల్ తన తల్లి రోడ్డు ప్రమాదంలో మరణించారని, తనకు ఈ-శ్రమ్ కార్డు ప్రమాద భీమా వర్తిస్తుందని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. టివిజెఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ శివారులో గల భూమిని కొనుగోలు చేయడమే కాకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో విద్యార్థులు, ప్రజల అవసరాలను గుర్తించి ఆధార్ కేంద్రాలు అన్ని మండలాలలో ఏర్పాటు చేయాలని కోరారు. బెల్లంపల్లి మండలం పెద్దనపల్లి గ్రామానికి చెందిన కాదాసీ రాయపోసు తన పేరిట గల భూమిని తన కొడుకు ఫోర్జరీ సంతకాలు చేసి తన పేరిట మార్పు చేసుకున్నాడని, ఈ మార్పును రద్దు చేసి భూమిని తన పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం గోపాల్ వాడ ప్రాంతానికి చెందిన కె భారతి, బుర్ర దేవిక తాము గత కొన్ని సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన పూలబోయిన వెంకమ్మ తనకు భీమిని మండలం చిన్న గుడిపేట గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి లో ఈ భూమి నిషేధిత భూమి మీద చూపుతోందని, నిషేధిత జాబితా నుండి తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన దుర్గం అంజు గంగారం గ్రామంలో ఆశ కార్యకర్త పోస్టు లేక స్థానిక గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు సకాలంలో మందులు అందక ఇబ్బంది పడుతున్నారని, తనకు అవకాశం కల్పించి ఉపాధి అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రానికి చెందిన ముక్క శ్యాంసుందర్ తనకు మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో భూమి ఉందని, ఈ భూమికి గల త్రోవలో కొంత భాగాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ముంతజబొద్దీన్ తన ఇంటికి ఉన్న ఏకైక దారికి అడ్డుపడుతున్న వారిపై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవం

### స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని సెవెన్ హిల్స్ కాలనీ లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల వింశ:(20వ) వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల దివ్య తిరుకళ్యాణ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను కార్పొరేటర్లు, నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్, దేవాలయం ఏవో సత్యనారాయణ , భక్తులతో కలిసి స్వామి వారి సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ పాల్గొన్నారు...

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని కేవలం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలపైనే కేంద్రం ఆసక్తి చూపడం విచిత్రమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్ లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి నిరసనగా పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ మహేష్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ల ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ వారు మాట్లాడుతూ,కేంద్రానికి తెలంగాణ రాష్ట్రం అంటే చిన్న చూపు అని విమర్శించారు.రాష్ట్రంలో 8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి న్యాయం చేయకుండా,బడ్జెట్ రాకుండా చేసిన కేంద్రాన్ని ప్రశ్నించలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి పథంలో పోవడాన్ని చూసి జీర్ణించుకోలేక కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులూ నేరువట్ల శ్రీనివాస్,ఎండి జమీల్ జమాల్ పూరి నర్సోజి,ఆంజనేయులు, ఎర్ర రాజు, కదలి శ్రీనివాస్,దుర్గం ప్రభాకర్,వడ్లూరి సునీల్ కుమార్,గణేష్,రంజిత్,శ్రీనివాస్,వేణు, రాంబాబు, ప్రదీప్, రవి, రాము, కృష్ణ, పాణి, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, బియ్యపు రవి కిరణ్, రాజేష్, శేఖర్, సోత్కు ఉదయ్, సురేందర్, గణేష్, సూరజ్, రాజు లు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (04-02-2025)MA_times of varha main (13-2).qxd 2/4/2025 6:26 AM Page 7



# పశుసంవర్ధక శాఖ నూతన డైరీ ఆవిష్కరణ





**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఈ శంకర్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధ్యక్షురాలు విజయభారతి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి చేతుల మీదుగా పశుసంవర్ధక శాఖ నూతన డైరీ -2025 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, రామ్ కుమార్, యూనిట్ కార్యదర్శి అజయ్, ప్రశాంత్, పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యదర్శి ఎం తిరుపతి, సభ్యులు తిరుపతి, గంగమల్లు, సత్తయ్య, ఇందిరా, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

# కిడ్జి ఎలిమెంటరీ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ తీసుకుంటున్న కిడ్జి ఎలిమెంటరీ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారిని లలిత కు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల భవనం నిర్మాణ పనులు పూర్తి కాకుండానే కిడ్జి ఎలిమెంటరీ పాఠశాల పేరుతో అడ్మిషను పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. భవన నిర్మాణ పనులు సైతం ఇంకా పూర్తి కాలేదు కానీ, అందులోనే పాఠశాలను ప్రారంభించడం, రంగురంగుల హంగు హార్భాటాలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించి, వసంత పంచమి రోజున అడ్మిషన్లు పొందిన వారికి ప్రత్యేక రాయితీ చెప్పి తల్లిదండ్రులను మభ్యపెట్టి, అడ్మిషన్లు పొందుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు పొందుతున్న ఈ పాఠశాల పై విచారణ జరిపించి, ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బచ్చలి ప్రవీణ్ కుమార్, షేక్ సల్మాన్ పాషా, జుమ్మడి గోపాల్, జాగిరి రాజేష్, పూరెల్ల నితీష్ పాల్గొన్నారు.




# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

**జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

అత్యవసర వైద్య సేవలు, సికిల్ సెల్, తల సేమియా వ్యాధిగ్రస్తులకు, రక్త నిధి కేంద్రం ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ నగర్ లో గల రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయం (వృద్ధులు, అనాథ పిల్లల ఆశ్రమం)లో తల సేమియా, సికిల్ సెల్ వార్డ్ నూతన భవన నిర్మాణం కొరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బొప్పు సతీష్ లతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గత 18 సంవత్సరాలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు, గర్భిణులకు అత్యవసర సేవలు అందించడం, తల సేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించడంలో విశేష సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో తల సేమియా, సికిల్ సెల్ వార్డు నూతన భవన నిర్మాణం పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తిచేసి, వ్యాధిగ్రస్తులకు సేవలు అందించేందుకు సిద్ధం చేయాలన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఔత్సాహికులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్త నిల్వలను అత్యవసర సేవలు అవసరం ఉన్న వారితో పాటు సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అవసరం నిమిత్తం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, ఎంసి సభ్యులు మధుసూదన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్ గౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండు బానేష్ ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-2026 బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైనది రైతులు, వ్యవసాయ,ఉపాధి కార్మికులకు,అసంఘటిత రంగ కార్మికుల,కు పేదలకు ఈ బడ్జెట్ తో అన్యాయం జరిగిందన్నారు. నిధుల కేటాయింపులో కోతలు జరిగాయని,ఆహార భద్రతకు నిధులు తగ్గించారని ఆరోపించారు. ఈ బడ్జెట్ తో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముమ్మాటికి ప్రజా వ్యతిరేక ప్రభుత్వమే అని స్పష్టం అవుతుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఐఐఎం, ఐఐటి, సైనిక్ పాఠశాలలు, కేంద్ర విద్యా సంస్థలను కేటాయించకుండా మరోసారి తెలంగాణ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని విమర్శించారు.

# దుర్గి ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ సరస్వతి దేవి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నాసూర్లబాద్ మండలం దుర్గి గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మాజీ సర్పంచ్ ఉడతల ఉమా నారా గౌడ్ వారి ఆర్థిక సౌజన్యంతో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యా వచనం, జలదివాసం, మండపారాధన, ధాన్య దివాసం, ఫల పుష్ప దివాసం, మీనా లగ్నం లో యంత్రస్థాపన ,విగ్రహ ప్రతిష్టాపన హోమం చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు సంతోష్ పంతులు, ధనుంజయ పంతుల మం త్రో చరణాల నడుమ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉ డుతల తేజశ్రీ రామకృష్ణ గౌడ్ తో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, అమ్మవారి భక్తులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక భేటీ

(మొదటి పేజీ తరువాయి)..

అలాగే ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య న్యాయ కమిషన్ కూడా ఉత్తమ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘానికి సోమవారం నివేదిక ఇచ్చింది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై విశ్రాంత అధికారి బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ సైతం ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ మేరకు మంగళవారం నిర్వహించనున్న ప్రత్యేక అసెంబ్లీ, మండలి సమావేశంలో ఈ రెండు అంశాలపై అందిన నివేదికలపై చర్చించి వాటికి ఆమోదముద్ర వేయనుంది. బీసీ కేటగిరీ ముస్లింలతో కలుపుకుని రాష్ట్రంలో బీసీ జనాభా 56.33 శాతం మేరకు ఉన్నట్టు సమగ్ర కులగణన సర్వే తేల్చింది. ఈ వివరాల ఆధారంగానే బూసాని వెంకటేశ్వరరావు కమిషన్ స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై నివేదిక ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో ఫిబ్రవరి 5 నుండి నిర్వహించాలన్న సదరం శిబిరాలను అర్హత గల దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీ సేవ నందు స్లాట్ బుక్ చేసుకుని, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్దేశిత తేదీలలో నూతన సదరం ధృవపత్రం, కాలపరిమితి ముగిసిన ధ్రువపత్రం రెన్యువల్ కొరకు సంప్రదించాలని తెలిపారు. ఫిబ్రవరి 5న మూగ, చెవుడు (50 మంది), ఫిబ్రవరి 11, 19 తేదీలలో శారీరక వికలాంగులు(ఆర్థో) (60 మంది), ఫిబ్రవరి 25న మానసిక వికలాంగులు (50మంది), ఫిబ్రవరి 28న కంటి చూపు (25మంది) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. సదరం సర్టిఫికెట్ కొరకు గతంలో స్లాట్ బుక్ చేసుకుని వెయిటింగ్ లిస్టు నందు ఉన్నవారు జాబితాలో ముందు ఉన్న వారి మొబైల్ నెంబర్ కు సదరం శిబిరానికి రావలసిన తేదీ మెసేజ్ అందుతుందని, మెసేజ్ వచ్చిన వారు మాత్రమే ఆయా తేదీల్లో శిబిరానికి సంబంధిత పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సదరం శిబిరం కాలపరిమితి పూర్తి అయిన వారు రెన్యువల్ కొరకు ఫిబ్రవరి 4 నుండి మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవడం కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



వసంత పంచమి వేడుకలను ఎడపల్లి మండలంలో సోమవారం ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో వసంత పంచమి సందర్భంగా సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ అమ్మవారి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

# 'స్థానికం'లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)..

10శాతం బీసీ ముస్లింలు.. కలిపి మొత్తం 56.30శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసలు సర్వే నివేదికపైనే తమకు అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు. 2014లో నిర్వహించిన సకలజనుల సర్వేకు, ఇప్పటి సర్వేకు 21 లక్షల మేర బీసీ జనాభా తేడా కనిపిస్తోందని, సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువని తేలితే.. ఈ సర్వేలో చాలా ఎక్కువగా కనిపిస్తోందన్నారు. దీని వెనుక మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా? అని ప్రశ్నించారు.

## మహారాష్ట్ర సరిహద్దు ప్రాంత స్కూళల్లో ఉన్న కొందరు

# ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**సమయపాలన పాటించని కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు**

**ఏఐఎస్ బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా :జుక్కల్ నియోజకవర్గం మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న మద్నూర్, జుక్కల్ మండలల ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ఉ పాధ్యాయులు కొందరు సమయ పాలన పాటించడం లేదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్నూర్, జుక్కల్మండలలు మహా రాష్ట్ర కూ, కర్ణాటకు 5కిలో.మీటర్ల దూరంలో ఉంటుందని కొందరు ప్రభుత్వ ఉ పాధ్యాయులు అయితే కనీసం ఉదయం ప్రార్థనకూ కూడ హాజరు కావడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నప్పటికి అక్కడ మాత్రం మరాఠి చదువులు కొనసాగుతునయని,అయితే మారు మూల సరిహద్దు ప్రాంతల లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు మాత్రం స్థానికంగా పాఠశాలలో ఉండకుండా మహా రాష్ట్ర, కర్ణాటక లోనే ఉంటున్నారని ఆయన అన్నారు. ఉ దయమే పాఠశాలలకు రావాల్సి ఉండగా సమయ పాలన ఏ మాత్రం పాటించడం లేదని మరియు ఉపాధ్యాయులు వచ్చేంత వరకు పిల్లలు ఆరుబయటే కూర్చొని ఉపాధ్యాయుల కోసం ఎదురు చూడాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇదంతా మండల విద్యాధి కారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. కావున వెంటనే జిల్లా ఉన్నత అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకుంటే పేద,మధ్య తరగతి వర్గాల విద్యార్థులు చదువుకు దూరవుతారని ఆయన అన్నారు.

# ఫిబ్రవరి 6 వరకు గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

**గురుకులాల కాళేశ్వరం జోన్ 1 జోనల్ అధికారిని హెచ్ అరుణ కుమారి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాలలో 5వ తరగతిలోని ఖాళీలను, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల బ్యాక్లాగ్ ఖాళీలను, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లో 9వ తరగతిలో గల ఖాళీల కొరకు, ఖమ్మం, పరిగి లో ఎస్ఓఈ ల లోని 8వ తరగతిలోని ఖాళీల కొరకు, రుక్మాపూర్ సైనిక పాఠశాల, మల్కాజిగిరి ఫైన్ పాఠశాలలో 6వ తరగతిలోని ఖాళీల కొరకు ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్ కల్పించటానికి నోటిఫికేషన్ జారీ అయిందని, అభ్యర్థులు ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కాళేశ్వరం జోన్ 1 జోనల్ అధికారిని హెచ్ అరుణ కుమారి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను సమర్పించడానికి ఇంకా నాలుగు రోజులే గడువు ఉందని, ఫిబ్రవరి 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కొరకు కులం, ఆదాయం ధృవపత్రాల నెంబరు, ఆధార్ కార్డు నెంబర్, జనన ధ్రువీకరణ పత్రం నెంబర్, ప్రస్తుత ఫోటో అవసరం ఉంటాయన్నారు. గురుకుల విద్యాలయాలలో ఆన్లైన్ దరఖాస్తు కొరకు కావలసిన దృవపత్రాలు సత్వర జారీ కోసం ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాల సైతం జారీ చేసిందన్నారు. 5వ తరగతికి, బ్యాక్లాగ్ ఖాళీలకు సంబంధించిన అడ్మిషన్ల కొరకు ఫిబ్రవరి 23 న ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లో కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ఆసక్తి కలిగిన బాలబాలికలు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆన్లైన్ లో దరఖాస్తు సమర్పించాల్సిందిగా సూచించారు.

# జాన్కంపేట్‌లో స్వయంభూ శివాలయ నిర్మాణానికి భూమిపూజ.



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో స్వయంభూ వెలిసిన శివలింగం,నంది విగ్రహాల స్థానంలో నూతన ఆలయం నిర్మించేందుకు గ్రామస్తులు సోమవారం భూమి పూజ నిర్వహించారు.ఆలయ గర్భగుడి నిర్మాణ దాత భానుక శంకర్ దంపతులు భూమి పూజ నిర్వహించారు.వేద పండితుల ఆధ్వర్యంలో భూమి పూజ, గోపూజ నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ ఉప్పు సురేష్,కిషోర్, నారాయణ, వరదా గౌడ్, పోతన్న,ఆనంద్ భూమన్న, సుదర్శన్,సాయిలు, దశరథ్, గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 04-02-2025


## వైభవోపేతంగా శ్రీసీతారామస్వామి ఆలయ 13వ వార్షికోత్సవాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఏఆర్పీక్యాంప్ గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరుపుకున్నారు. సీతారాముల ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని స్వామి వారికీ గ్రామస్తులు ప్రతేక్య పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో గల శ్రీ సీతారామ స్వామి 13వ ఆలయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఆలయ నిర్వాహకులు అత్యంత వైభోవంగా జరుపుకున్నారు.ఉదయం నుండే గ్రామస్థులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పాలాభిషేకలు గ్రామానికి చెందిన పెద్ద ఎత్తున మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో పాటు స్వామి వారికి సుప్రబాత సేవ, పూర్ణాహుతి నిర్వహించారు.ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ అవరణలో హెూమంతో పాటు సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... ఏఆర్పీక్యాంప్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ రామ ఆలయాన్ని పునరుద్దరణకు గ్రామస్థులు పూనుకొని 10సంవత్సరాల క్రితం నూతనంగా ఆలయాన్ని నిర్మిచడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం వసంత పంచమి రోజున ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతందన్నారు. అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేసిన

# బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడిస్తాం..

- బడ్జెట్‌లో మరోసారి మొండిచేయి చూపిన బిజెపిని గ్రామాలలో తిరగనియ్యకుండా చేద్దాం
- మోడీ నిర్మల సీతారామ దిష్టిబొమ్మల దగ్ధం
- యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి పిలుపు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేసి, గుజరాత్ బడ్జెట్ల తలపిస్తుందని యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండ్ ఎం సంజీవరెడ్డి తీవ్రంగా విమర్శించారు. టిపిసిసి పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ దిష్టి బొమ్మలను అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పాటు రాష్ట్రాల అభివృద్ధి నిరోధక చర్యలను వారు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే ముందు కేంద్ర ప్రభుత్వం వలసిన నిధులు తెలంగాణకి ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తూ వస్తుందని అండం సంజీవరెడ్డి ఆరోపించారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వంలో మంత్రుల వ్యవహరిస్తున్న ఇద్దరు సహాయ మంత్రులు తెలంగాణ కు వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వంపై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన విమర్శించారు. పైపెచ్చు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయిస్తుందని అనడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. వచ్చే రోజుల్లో భారతీయ జనతా పార్టీ నాయకులకు గ్రామాల్లో తిరిగినయకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నిలదీయాలని, వచ్చే ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గోరి, మాజీ టౌన్ అధ్యక్షులు మున్సిపల్ ఫోర్ లీడర్ సోమయ్య, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు , మాజీ కౌన్సిలర్లు, ఈరోపాక నరసింహ, సలావుద్దీన్, కరెంకొండ వెంకటేష్ , భువనగిరి మండలం పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిగిల్ల బాలయ్య, పోగల యాదగిరి, గుమ్మడల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్, వాసుదేవ రెడ్డి, ఎండి జలీల్ ఎండి కరీం, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు, మహిళా కాంగ్రెస్ యకు రాలు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మహిమాన్వితం ఈలక్ష్మీనరసింహుడు..

## ఈనెల 5నుంచి బ్రహ్మోత్సవాలు..



- ఏకైక పవిత్రమైన అష్టముఖి కోనేరు..
- పుణ్యస్నాలాలతో భక్తుల గ్రహపీడలు, దోషాలను తొలగించును..
- ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ..
- ప్రతీ ఏడాది వందలోపు వివాహాలు...
- రూర్బన్ పథకంలో రూ. లక్షల నిధులతో అభివృద్ధి పనులు...







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారు లో గల కొండలపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రం ఎంతో మహిమాన్వితమైనది.కోరినవారికి కోరిన కోరికలు తీర్చే వాడు ఆ లక్ష్మీనరసింహుని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటూ అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు,సంతానం లేనివారికి సంతానం భక్తులు కోరిన వరాలను ఇస్తాడని విశ్వసిస్తారు. దేశంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో జానకంపేట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రం ఒక టిగా వెలసింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోనే ఏకైకదిగా చెప్పు కొనే అష్టముఖి కోనేరు (పుష్కరిణి) స్వామివారి ఆలయం వద్ద వెలిసి ఉండటం విశేషం. తమకున్న దోషాలను తొలగించుకోనేందుకు భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద కోనేరులో స్నానం ఆచరించ డానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు స్నానాలు ఆచరించడానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

### ఆలయ విశిష్టత..

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారు దుష్టశిక్షణ శిష్టరక్షణార్థమై తమ భక్తులను రక్షించు కోవడానికి భక్త ప్రహ్లాదుని తండ్రి ఐన హిరణ్యకశిపుని సంహరిం చడానికి భూమండలంపై ఉన్న ప్రస్తుత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలంలో ప్రత్యక్షమవుతాడు. హిరణ్యకశిపుడు కోరిక మేరకు నిరాయుదుడై ఉదయం కాకుండా రాత్రి సమయం కాకుండా సంధ్యా సమయంలో నరుడు కాకుండా జంతువు కాకుండా భూమిపై కాకుండా ఆకాశంలో కాకుండా కడపపై నరసింహ స్వామి అవతారంలో ఉగ్ర స్వరూపంతో వచ్చి తన చేతి గోళ్లతో హిరణ్యకశిపుని సంహరించి అక్కడి నుంచి వెళ్లిన స్వామి వారు అదే ఉగ్రరూపంతో దండకారణ్యంలో తిరుగుతూ జానకంపేట కు చేరి కొండ పైకి రాగానే అలసిపోయి సేదతీరే ఉన్నారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ప్రతి అరణ్యానికి ఒక్కో ప్రత్యేకత ఉన్నట్టే దండకారణ్యానికి ప్రత్యేకత ఉంది. ఈ దండకారాణ్యంలో తపస్సు చేసుకుంటే కోరికలు నెరవేరుతాయని కలియుగ ప్రారంభంలో ఋషులు తపస్సు ఆచరించడానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని ఈ స్వామివారి ఉగ్ర రూపాన్ని చూసి ధన్యులయ్యారు. అయితే ఇంత తపస్సు చేసి ఎంతో కొంత శక్తిని పొందిన తామే స్వామి వారిని దర్శించ లేక పోతున్నామని ఋషులు భావించారు. అయితే ఎన్నో పాప కర్మలను ఆచరించి రాగద్వేషాలు,స్వార్థపరత్వం కలిగి కళి ప్రభావంతో ఎన్నో విధాలైన కష్టాలను అనుభవిస్తున్న మానవుడు సామాన్యుడు కావున ఉగ్ర రూపంలో ఉన్న స్వామివారిని ఎలా దర్శించుకోగలడని కలత చెందారు. ఈ నేపథ్యంలో స్వామి వారిని శాంతింప చేయాలని నిర్ణయించిన ఋషులందరూ మహా తపస్సు ఆచరించి స్వామి వారిని సాక్షాత్కారం పొందారు. స్వామి వారి ఆదేశాల మేరకు ఈ కలియుగ అవతారమైన "సాల గ్రామం" ను ఘండకి నదీ తీరం నుండి తీసుకు వచ్చి స్వామివారి నాభి(బొడ్డు)లో ప్రాణ ప్రతిష్ట చేయడం ద్వారా స్వామివారి శాంతమూర్తులు అయ్యారని పురాణాలు చెపుతున్నాయి, కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు.

### అష్టముఖి కోనేరు(పుష్కరిణి) విశిష్టత...

ఋషులు తపస్సు ఆచరించడానికి వచ్చి తపస్సు చేస్తున్న సమయంలో కళిపురుషుని యొక్క ప్రభావంచే ఎన్నోవిధాలైన ఆటంకాలు ఎదురై కళి ప్రభావం తట్టుకోలేక బ్రహ్మదేవుణ్ణి వేడుకొంటే, బ్రహ్మదేవుని ఆజ్ఞ మేరకు అష్ట ధిక్పాలకులు ఎనిమిది దిక్కుల్లో కాపలా ఉండి వారి మధ్యలో నీటిని ఉద్భవన చేసారు. తద్వారా ఋషుల తపస్సు కు ఎటువంటి ఆటంకం లేకుండా తపస్సును పూర్తి చేసుకొన్నారు.దీంతో వారికి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సాక్షాత్కారం కలిగి ఈ విధంగా వివరించారు. ఋషి పుంగవులారా తులసీ దేవి శాపంతో ఈ కలియుగంలో శిలనై జన్మించాను.దీనికి పరిష్కారం ( ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పశుపతి నాథ్ ఆలయం నేపాల్ రాజధాని ఖాట్మండులో) గండకీ నది యందు కలదు, కావున ఆ 'సాలగ్రామం' తీసుకువచ్చి నా నాభియందు ప్రాణ ప్రతిష్ట చేయుము అని చెప్పెను. అప్పటినుండి శాంతమూర్తిగా ఉంటానని స్వామివారు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మహత్కార్యానికి ఋషులు అష్టదిక్పాలకులు గా ఉన్నారు కాబట్టి పుష్కరిణికి 'అష్టముఖి పుష్కరిణి' (కోనేరు)గా ప్రసిద్ధిగాంచినది. దీనికి మూల మంత్రం అష్టాక్షరీ నామం "ఓం నమో నారాయణాయా" అని కొనేరులో స్నానం ఆచరించి భక్తులు స్వామి వారిని దర్శించుకొంటారు.

### ఆలయ నిర్మాణం విశిష్టత..

జైన మత సాంప్రదాయాలను దశదిశలా విస్తరింప చేయాలని జైనమత ప్రవక్త మూడవ శతాబ్దంలో ఈ క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ఆలయ నిర్మాణం చేసి ఆలయ వెనుక భాగంలో చిన్న గురుకులం ఏర్పాటు చేసుకుని ఆలయం కింది భాగంలో ఉన్న గృహాల్లో కాలాన్ని గడుపుచూ ఆలయాన్ని, కళాశాలల ఏర్పాటు చేసుకుని మత ప్రచారం చేసేవారు.

### స్వామి వారి బ్రహ్మోత్సవాలు...

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మాఘమాసం శుద్ధ అష్టమి మొదలుకొని మాఘమాస బహుళ ప్రతిపద వరకు జరుపబడును. మొదటి మూడు రోజులు అధ్యయ నోత్సవం తదుపరి ఐదు రోజులు పాంచరాత్రాగ మము ప్రకారం ధ్వజారోహణం, గోపూజ,పుణ్య హావచనం, అంకురారోపనం, కల్యాణోత్సవం, పౌర్ణమి రోజున స్వామి వారు సతీసమేతుడై విహారం చేయడానికి రథోత్సవం నిర్వహిస్తారు. బహుళ ప్రతిపద రోజున చక్ర పెరమాండ్లు,చక్ర స్నానానికై పుష్కరిణికి చేరుకొని స్నానం ఆచరించినంతటితో బ్రహ్మోత్సవాలు ముగియును. 2015లో టెంపుల్ వద్ద హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆధ్వర్యంలో ధ్వజ స్తంభ,శిఖర ప్రతిష్ఠాపన, శివాలయంలో శివ పంచాయతుల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. రూర్బన్ పథకంలో భాగంగా ఆలయం వద్ద 45లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు.

### ఈ క్షేత్రానికి జానకంపేట అనే పేరు రావడానికి గల కారణం...

పూర్వం ఈగ్రామాన్ని "కిష్టాపురం"గా పిలిచేవారు నైజాం ప్రభువు శీలం జానకీబాయి కి ఇనాముగా ఇచ్చిన కొన్ని గ్రామాలను చూసుకోవడానికి ఇందూరు(ప్రస్తుత నిజామాబాద్) పట్టణానికి చేరుకొని ఇందూర్ పట్టణంలో ఉన్న నీలకంఠేశ్వరుని దర్శించుకుని మాఘశుద్ధ సప్తమి రోజున స్వామివారి రథోత్సవం లో పాల్గొని అక్కడినుండి బయలుదేరి ఈ కొండపైకి చేరుకుని ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకుని అక్కడ జరుగు బ్రహ్మోత్సవాలను ఘనంగా జరపమని కొంత సైన్యాన్ని అక్కడే ఉంచి ఒక చిన్న పేటను(వారికి ఇండ్లను కట్టించి) అన్నివిధాలైన వసతులు ఏర్పాటు చేసెను. ఆ పేట(కాలనీ) జానకిబాయి ఆధీనంలో ఉంది కాబట్టి అప్పటి నుండి జానకంపేట అని వాడుకలోకి వచ్చింది.

### ముఖ్యమైన పర్వదినాలు...

నృసింహ జయంతి,ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, శనివారం అమావాస్య, శనివారం అష్టమి, బ్రహ్మోత్సవాలు మొదలైనవి ముఖ్య పర్వదినాలు.అష్టమి శనివారం, అమావాస్య శనివారాల్లో 50వేలకు పై చిలుకు భక్తులు ఆంధ్ర తెలంగాణ,మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చేసి పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తున్నారు.

### దక్షిణ భారతదేశంలో ఏకైక అష్టముఖి కోనేరు...

దక్షిణ భారతదేశంలో గల ఏకైక అష్టముఖి పుష్కరిణీ ఈ క్షేత్రము నందు కలదు. కావున ఏళ్ల నాటి శనిదోషం కలవారు, సంతానం కోరేవారు, అష్టైశ్వర్యాలు కోరువారు, గ్రహబాధలు, రోగపీడితులు ఇటువంటి పర్వ దినాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జానకంపేటకు చేరుకుని పుష్కరిణిలో స్నానం ఆచరించి అష్టాక్షరి మంత్రాన్ని జపించి పుష్కరిణి చుట్టూ 8 ప్రదక్షిణాలు చేసి గర్భాలయం చుట్టూ ఎనిమిది ప్రదక్షిణలు చేసిన ఎడల గ్రహ దోషాలు తొలగి పోవును, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.



### ఆలయానికి ఆదాయం.. భూములు.. సిబ్బంది..

శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ముఖ్య పర్వదినాలతో పాటు ప్రతి రోజు భక్తులు అందించే విరాళాలు, అలాగే ఆలయంలో జరిగే వివాహలతో టెంపుల్ కు ఆదాయం సమకూరుతుంది. ఈ టెంపుల్ కు జానకంపెట్, తాణాకలాన్ గ్రామ శివారులో 34 ఎకరాల 36 గుంటల వ్యవసాయ,పోడు భూమి ఉంది. కొంతమేర వ్యవసాయ భూమి ద్వారా టెంపుల్ కు ఆదాయం సమకూరుతుంది.ఈ టెంపుల్ లో సంవత్సరం లో 100 వివాహాలు వరకు జరుగుతాయి. వీటిద్వారా కూడా ఆదాయం సమకూరుతుంది.ఈ టెంపుల్ దేవాదాయ ధర్మాదాయ శాఖా పర్యవేక్షణలో, ఒకార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్,ధర్మకర్తల మండలి, చైర్మన్,అర్చకుల ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు,బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.

### ఆలయం ఈఓ వేణు..

ఈ టెంపుల్ చరిత్ర సుమారు 1800 సంవత్సరాల పైగానే ఉంటుంది .ప్రతీ సంవత్సరం లో వచ్చే శనివారం అమావాస్య, శనివారం అష్టమి పవిత్ర దినాల్లో ఈ అష్టముఖి కొనేరులో స్నానాలు ఆచరించేందుకు సుమారు 50 వేలకు పైగా వస్తూ ఉంటారు.అలాగే ఈ నెల 5 నుండి 13 వరకు నిర్వహించే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు జిల్లా నలు మూలల నుండి వేలాదిగా తరలి వస్తారు.ఈ రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల సౌకర్యాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్పించడం జరుగుతుంది.ఈ టెంపుల్ కు ప్రాచీనమైన చరిత్ర ఉండడంతో భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం టెంపుల్ వద్ద రూర్బన్ పథకంలో ఒక కోటి 15లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, స్నానాల షవర్లు, బట్టలు మార్చుకునే గదులు,మరుగుదొడ్ల నిర్మాణాలు,ఫంక్షన్ హాల్ నిర్మాణాలు జరిగాయి. టెంపుల్ మొత్తం సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే సోలార్ లైటింగ్ ఏర్పాటు చేశారు.ముున్ముందు ఈ టెంపుల్ కు మరింత భక్తుల తాకిడి పెరుగుతుంది.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999